www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

బుధవారం

02 జూలై 2025

## నిరీక్షణకు తెర



- ఈ నెల 14 నుంచి కొత్త రేషన్ కార్డులు
- తుంగతుర్తిలో ప్రారంభించనున్న సీఎం
- కొత్తగా 2లక్షలకు పైగా లబ్దిదారులకు కార్డులు

2 లో



## సిగాచీ మృతుల కుటుంబాలకు

# రూ.కోటి

## సీఎం రేవంత్ రెడ్డి

- పాశమైలారం ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
- భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు
- మరణించిన కుటుంబాలకు రూ.కోటి ఎక్స్ గ్రేషియా
- తక్షణ సహాయంగా రూ.లక్ష
- క్షతగాత్రులకు వైద్యం, చికిత్సకు అయ్యే ఖర్చు ప్రభుత్వానిదే
- ప్రమాదం జరిగినప్పుడు కంపెనీలో 143 మంది పనిచేస్తున్నారు
- కూలీలు, ఉద్యోగులు బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఏపీ వాసులే

2 లో







## హాస్టల్స్ విజిట్ క్యాలెండర్ రూపొందించండి

- 'డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 'అద్దె భవనాల్లో వసతులపై సమీక్షించండి
- 'సంక్షేమ విద్యార్థుల హెల్త్ రికార్డ్ రూపొందించండి

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటన, సమీక్షపై పకడ్బందీ క్యాలెండర్ రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

2 లో

## కన్నుల పండువగా బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం

### ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు







**కలంజ్యోతి, హైదరాబాద్ :** హైదరాబాద్ లోని బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఈ మహోత్సవానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి కల్యాణాన్ని తిలకించారు. దేవాదాయ శాఖ కల్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులు, పుర ప్రజలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు మెరుగైన సదుపాయాలు కల్పించింది. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో

మిగతా 2 లో



# కన్నుల పండువగా బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం

మొదటిపేజీ తరువాయి

ఏర్పాట్లు చేశారు. తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారి కల్యాణం కనిపించేలా, దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేశారు. కల్యాణం తర్వాత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, సమాచార శాఖ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు పాల్గొన్నారు.



# సిగాచీ మృతుల కుటుంబాలకు రూ.కోటి

**కలంజ్యోతి, హైదరాబాద్:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదం మృతిచెందిన కుటుంబాలకు రూ.కోటి ఎక్స్ గ్రేషియాను పరిశ్రమ నుంచి చెల్లించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను రూపొందిస్తుందని స్పష్టం చేశారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఆ కంపెనీ నుంచి రూ. ఒక కోటి చొప్పున ఎక్స్ గ్రేషియాతో పాటు తీవ్రంగా గాయపడి పని చేసుకోలేని స్థితిలో ఉన్న వారికి రూ.10 లక్షలు, గాయాలపాలై కొంతకాలం పనిచేయలేని వారికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పాశమైలారంలోని దుర్ఘటన జరిగిన రసాయన పరిశ్రమను సీఎం, సహచర మంత్రులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పరిశ్రమలోని రియాక్టర్ భారీ విస్ఫోటనం కారణంగా ఏర్పడిన పరిస్థితులు, శిథిలాలు, పరిశ్రమ సముదాయాన్ని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడే ఉన్నతస్థాయి సమావేశంలో సహాయక చర్యలపై సమీక్షించారు. ప్రమాదంపై ప్రాథమిక అంచనా కాకుండా నిపుణులతో అధ్యయనం చేయించి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న పలువురు బాధిత కుటుంబ సభ్యులతో రేవంత్ రెడ్డి మాట్లాడారు.



మృతుల కుటుంబాలకు తక్షణ సహాయంగా రూ. లక్ష, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. క్షతగాత్రులకు వైద్య సహాయం, చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. వారి పిల్లల చదువుల బాధ్యత కూడా తీసుకుంటామని వివరించారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కానివ్వం..

తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. మైలారం ప్రమాదం చాలా దురదృష్టకరమన్నారు. చాలా మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే నిన్నటి నుంచి మొత్తం యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ సహాయక చర్యలు చేపట్టారని వెల్లడించారు. మంత్రులు, పోలీసులు ఉన్నతాధికారులు, ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది అంతా శిథిలాల తొలగింపు, ఇతర సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారని వివరించారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఇప్పటి వరకు 36మంది ప్రాణాలు కోల్పోయారన్న సీఎం.. ఇంకా కొంతమంది ఆచూకి దొరకలేదని చెప్పారు. కంపెనీలో 143 మంది పనిచేస్తుండగా, వారిలో 58 మంది అధికారులకు టచ్ లోకి వచ్చారన్నారు. మృతులు, క్షతగాత్రులందరూ బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారూ ఉన్నట్టు గుర్తించామన్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. శిథిలాల కింద ఇంకా ఎవరైనా చిక్కుకుపోయారా? అని పరిశీలిస్తున్నామని సీఎం చెప్పారు. భవిష్యత్ లో మరెక్కడా ఇలాంటి ఘటనలు జరగకుండా స్పష్టమైన విధానంతో అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు క్రమం తప్పకుండా ఫ్యాక్టరీల్లో తనిఖీలు చేస్తూ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు పొరపాట్లను ఎప్పటికప్పు సరిదిద్దుకోవాలని ఫ్యాక్టరీల యాజమాన్యాలను హెచ్చరించారు. సీఎం వెంట మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరీక్షణకు తెర

**కలంజ్యోతి, హైదరాబాద్ :** సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటన, సమీక్షపై పకడ్బందీ క్యాలెండర్ రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజాభవన్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ అధికారి, ఏ రోజు పర్యటించారు.. వారు పరిశీలించిన అంశాలపై ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించాలని సూచించారు. ఈ పర్యటన కార్యక్రమం నిరంతరం సాగాలని, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను సైతం పర్యటనకు ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పెంచిన 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలను పెంచి, డాక్టర్ల సూచన మేరకు పకడ్బందీ మెనూ ఖరారు చేసామన్నారు. ఈమెనూ అన్ని సంక్షేమ హాస్టల్లో, గురుకులాల్లో ప్రముఖంగా కనిపించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. వసతి గృహాల అదే భవనాల్లో వసతులు ఎలా ఉన్నాయి, భవనాలు, యజమానుల వివరాల తో ఒక నివేదిక రూపొందించాలని సూచించారు. అన్ని వసతి గృహాల్లో దోమతెరలు ఏర్పాటు చేయాలి, రన్నింగ్ వాటర్ సప్లై లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో ఉన్న విద్యార్థులందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారులను సమన్వయం చేసుకొని హెల్త్ కార్డు లు రూపొందించే కార్యక్రమం వేయంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం ఏర్పడితే ఆన్లైన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయని వారి సేవలను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలన్నిటి పైన సోలార్ ప్యానల్స్




ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలు తీర్చుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అమలు తీరు, సొసైటీల వారిగా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా , ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని, సాంఘిక సంక్షేమ శాఖ డిడి క్షితిజ, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీ, బీసీ గురుకుల సెక్రెటరీ సైదులు, ఎస్టి గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో కుక్కల స్వైర విహారం... పే అండ్ అకౌంట్ కార్యాలయంలో దర్జాగా తిరుగుతున్న కుక్క

# శివకు అరుదైన శాస్త్ర చికిత్స

- **ప్లాస్మాథెరఫీ, మూల కణాల థెరఫీ తో వైద్యం సులభం**
- **అదునాతన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శంకర్ నాయక్**




**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుండి జారిపడి శివ ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో, కంటి కండరాల వద్ద బలమైన గాయం కావడంతో వెంటనే బంధువులు మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు 15 రోజుల క్రితం చేర్పించారు. శివను పరీక్షించిన డాక్టర్ శంకర్ నాయక్ కంటిపై బలమైన గాయం కావడంతో కంటి పరీక్షల నిమిత్తం ప్రభుత్వ దవఖానకు పంపగా వారు హైదరాబాద్ కు రిఫర్ చేయడం జరిగింది.వారు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి సంప్రదించగా మూడు లక్షలు ఖర్చు అవుతుందని తెలుపగా,అంత పెట్టే స్తోమత లేక న్యూ లైఫ్ హాస్పిటల్ డాక్టర్ శంకర్ నాయక్ ను సంప్రదించారు. 15 రోజుల చికిత్స అనంతరం సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధునాతన వైద్యం టెక్నాలజీని ఉపయోగించి ప్లాస్మా థేరఫీ, మూల కణాల థెరఫీ,రోగి రక్తంతో రోగికి (పిఆర్పి) కొలోజన్ పౌడర్ ద్వారా శాస్త్ర చికిత్స చేసి గాయాన్ని తగ్గించే విధంగా ఈ పద్ధతి దోహదపడుతుందని తెలిపారు.ఈ పద్ధతికి మందులు,ఆపరేషన్లు అవసరం లేదని, రోగి యొక్క రక్తంతో వైద్యం అందించి గాయాన్ని తగ్గించవచ్చని వైద్యశాస్త్రంలో ఇది కొత్త పద్ధతి అని తెలియజేశారు.ఈ పద్ధతి ద్వారానే శివ గాయాలను కేవలం మూడు వారాలలో మూడు సిట్టింగ్లలో పి అర్ పి వైద్యం ద్వారా నయం చేసామని తెలిపారు.మనిషి శరీర రక్తం గాయాలను మానిపేందుకు రక్త కణాలు చాలా దోహదపడతాయని బ్యాక్ పెయిన్,మోకాళ్ళ అరుగుదల,పిల్లలు పుట్టకుండా, ఇన్ఫినిటీ, పురుషులలో శృంగార సమస్యలు వీటన్నిటికీ ప్లాస్మథెరఫీ,మూల కణాల థెరఫీ ఈ పద్ధతిలోనే చికిత్సను అందిస్తున్నామని ఇటువంటి వైద్యం హైదరాబాదులలో ఇప్పుడు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్ట మొదటిసారిగా విద్యానగర్ కాలనీలోని న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మాత్రమే అందుబాటులో ఈ వైద్యం ఉందని అన్నారు. పేషెంట్ కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ శాస్త్ర చికిత్స ద్వారా సులువుగా వైద్యం చేయవచ్చన్నారు. ఈ అధునాతన వైద్యమును డాక్టర్ శంకర్ నాయక్ మూడు సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు.ఈ వైద్యం ద్వారా పేషెంట్ కు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అని అన్నారు. రానున్న రోజుల్లో పూర్తిగా ఇదే వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.అలాగే ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## పోడు భూముల సమస్యలను పరిష్కరించండి

**అర్హులైన రైతులకు పోడు పట్టాలు మంజూరు చేయగలరు బానోత్ అనిల్ నాయక్**



**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం జాఫ్లుతండా గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్ మాట్లాడుతూ సింగభూపాలెం రెవిన్యూ విలేజ్ పరిధిలో ఉన్న రైతులు గత 24 సంవత్సరాల నుంచి పోడు భూమినీ నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు.అందులో పోడు రైతులకు కొంతమందికి మాత్రమే పోడు పట్టాలు మంజూరు అయిందని అన్నారు.పట్టాలు రాని రైతులు అనేక ఇబ్బందులకు పడుతున్నారని రైతు భరోసా రైతు భీమా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు రైతులకు అందడం లేదన్నారు. ఇప్పటికైనా భద్రాచలం ఐటీడీఏ ప్రభుత్వ అధికారులు స్పందించి అర్హులైన రైతులకు పోడు భూములను సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

## ఘనంగా ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు

- **విద్యార్థులకు సామాగ్రి అందజేత**
- **కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి**
- **దేవిలాల్ నాయక్**



**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తెలంగాణ టిపిసిసి అధికార ప్రతినిధి ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ పాల్వంచ పట్టణం పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి మంజుర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు నరేష్ కాంగ్రెస్ నాయకులు వెంకటరామయ్య అంకయ్య కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు సోమయ్య జానపద కళాకారులు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ భాషా కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షులు నాగరాజు జోషి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ డాక్టర్స్ డే

**హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం**

**అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మని ఇస్తారు**
**సొసైటీ అధ్యక్షుడు విజయ్**

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులకు సన్మానం. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ మాట్లాడుతూ మనకు జన్మ తల్లి ఇస్తే, పునర్జన్మ వైద్యులు ఇస్తారు అన్నారు. వైద్యో నారాయణ హరి. వైద్యులు మన ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవ స్వరూపాలు అని అన్నారు. డాక్టర్ సత్యనారాయణ (రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ ), బస్తీ దవఖాన డాక్టర్ శృతి విద్య, ఫిజియోథెరపిస్ట్ జాహ్నవి గంగవరపు, డాక్టర్ శోభన్ బాబులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సమితి, జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే, మదర్ థెరేస ఫౌండేషన్ శ్రవణ్ కుమార్,హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ కోశాధికారి మైసా దేవి, సభ్యులు సాజిత్, సుభాష్ ఇతరులు పాల్గొన్నారు.

## రసాయన పరిశ్రమలో జరిగిన ఘటన బాధాకరం

- **మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**
- **దౌల్తాబాద్ తాజా మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం**

**కలంజ్యోతి, నర్సాపూర్ :**పాష మైలారంలోని సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన సంఘటన చాలా బాధాకరమని మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని దౌల్తాబాద్ తాజా మాజీ సర్పంచ్ వెంకటేశం అన్నారు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలను పరిహారం ప్రకటించారన్నారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శతఘ్నాతులకు ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని అదే విధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎప్పటికప్పుడు వైద్య సేవలపై అధికారులతో చర్చిస్తున్నారని సంఘటన జరిగిన గంటలోపే మంత్రి అక్కడికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారన్నారు ఇలాంటి ఘటనలు మరి ఎప్పుడు జరగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు



## మొక్కలు నాటిన.. కిసాన్ మోర్చా నాయకులు

**కలం జ్యోతి, మల్యాల :** జిల్లా కిషాన్ మోర్చ ఆదేశాల మెరకు మండల కిషాన్ మోర్చ ఆధ్వర్యంలో బీజేపీ 11 సంవత్సరాల శుబిక్ష పాలన చేసినసందర్భంగామంగళవారంముత్యంపేటలోమొక్కలునాటరు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చ నాయకులు సామ మహిపాల్ రెడ్డి, పొనగంటి రమేష్, కట్కం లత, పన్నాటి మల్లేశం, గుర్రం శ్రీధర్ గౌడ్, పొనగంటి గౌతమ్ రాజ్, మంచాల చంద్ర శేఖర్, వేముల మణికంఠ, పొనగంటి సృజన్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

**కలం జ్యోతి, మల్యాల :** మండలంలోని మద్దుట్ల,పోతారం, రామన్నపేట,నూకపల్లి గ్రామాల్లోని ప్రైమరి స్కూల్ విద్యార్థులకు మంగళవారం నోటుబుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రారంభకులు ఆత్మరామ్ మహారాజ్ 200 నోటుబుక్స్ పంపించగా,హనుమాన్ భక్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయసింహారావు, సతీష్ రెడ్డి,లక్ష్మారెడ్డి,మహేష్,మిట్రీ శీను,రమేష్ పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కలంజ్యోతి, మల్యాల :** మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన సల్లూరి తిరుపతి మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. మృతుడు గత కొంతకాలంగా కాలు ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నాడు. దానికి తోడు ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## కొండగట్టులో గుర్తు తెలియని శవం

**కలంజ్యోతి, మల్యాల :** మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు బస్ స్టేషన్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 60 ఏండ్లు ఉంటుందని చెప్పారు.కారోబార్ రాజేశ్వర్ రావు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ పేర్కొన్నారు.

### సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీగా

# అంగోత్ నగేష్ నాయక్ ఎన్నిక

**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండల వాసి సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేస్తున్న అంగోత్ నగేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జూన్ 26వ తేదీ నాడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో నూతనంగా సేవాలాల్ సేన జాతీయ రాష్ట్ర కమిటీ మరియు అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీగా అంగోత్ నాగేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అంగోత్ నాగేష్ నాయక్



మాట్లాడుతూ సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ మరియు రాష్ట్ర కమిటీ అనుబంధ సంఘాలకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తానని విద్యార్థి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని జాతీయ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ మహారాజ్ స్వరాజ్ నాయక్,సైదా నాయక్,ఉత్తమ్ రాథోడ్ నాయక్,బానోతు కిషన్ నాయక్,మంగ్తు మహారాజ్,గణేష్ మహారాజ్, మలోత్ శివా నాయక్, గుగులోత్ చందర్ నాయక్, బట్టు హుస్సేన్ నాయక్,రాంబాబు నాయక్, దేవ్ సింగ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో రైతుల పాలిట రాబందు తాసిల్దార్...

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల రెవెన్యూ అధికారి (MRO) కాసేపటి క్రితం ఏసీబీకి చిక్కారు. గత కొన్ని నెలలుగా వరుస కథనాలు ఎమ్మార్వో కార్యాలయం పైన ,ఎమ్మార్వో పైన వస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన రెవెన్యూ జిల్లా యంత్రాంగం... ఈరోజు అంతారం గ్రామానికి చెందిన రైతు పొలం తన పొలం మార్పు చేయడం కోసం ఒక లక్ష 50 వేలకు డబ్బులకు మాట్లాడుకుని ఈరోజు పదివేల రూపాయలు తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ఎమ్మార్వో... ఒక్కో పనికి ఒక్కో ధర నిర్ణయించి గత కొద్ది కాలంగా తలకొండపల్లి మండల పేద రైతులను పీడిస్తూ డబ్బులు వసూలు చేసిన MRO తిమింగలం... బడా బాబులకు ఒక లెక్క... పేదలకు మరో లెక్క... డబ్బులు ఇస్తేనే ఫైల్ ముందలికి కదిలే వ్యస్థను తయారు చేసి ఎమ్మార్వో కార్యాలయం అంటేనే రైతులు బెంబేలెత్తే పరిస్థితికి తలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయం తీసుకువచ్చిన వైనం... రెవెన్యూ వ్యవస్థనే నాశనం చేసిన బూకాసురుడు ఎమ్మార్వో... ఈరోజు MRO ఏసీబీకి పట్టు పడడం రైతులు అందరూ హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మార్వో ఏసీబీకి పట్టు పడడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.




## కారు బైక్ ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం

**అక్కడికక్కడే ఒకరు మృతి * మరొకరికి తీవ్ర గాయాలు**

భీమదేవరపల్లి మండలం కొత్తకొండ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న కారు, బైక్‌ను ఢీకొట్టిన ఈ ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరొకరికి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు కొత్తపల్లి గ్రామంలోని సాయి నగర్ కాలనీకి చెందిన శ్రీహరి మరియు వెంకటేష్‌లుగా గుర్తించబడ్డారు. సమాచారం మేరకు, ఆళ్ల శ్రీహరి అక్కడికక్కడే మృతి చెందగా, మంచిల్ల వెంకటేష్ తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలు ఇప్పటికీ స్పష్టతకు రాలేదు. బాధితుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్**



**కలం జ్యోతి చెన్నారావుపేట:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలనీ లింగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి పరిశీలించారు తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా పేదప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కలను నిజం చేస్తూ 5 లక్షల రూపాయలతో అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూందని త్వరగా నిర్మాణం పూర్తి చేసిన వారికీ ప్రభుత్వం దశల వారీగా బిల్లులు విడుదల చేస్తుందనీ లబ్దిదారులు అధికారులు సూచించిన విదంగా నాణ్యమైన ఇంటిని నిర్మిచుకోవాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా పేదల పక్షపాతి అని పేదల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాబోవు రోజుల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరయ్య,కమలాకర్,సాంబయ్య,బాషా,సతీష్,లింగమూర్తి, లక్ష్మణ్,రాజు,నర్సయ్య పాల్గొన్నారు



## లైన్స్ క్లబ్ స్నేహబంద్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం

**సన్మానించిన లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జైపాల్ ఉపాధ్యక్షులు ఆకుల కిష్టయ్య**

**కలం జ్యోతి నర్సాపూర్:** నేడు జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని హత్నూరమండల కేంద్రమైన ప్రజా ఆరోగ్య విభాగం ప్రాముఖ్య వైద్యురాలు శ్రీమతి డాక్టర్ రజిని గారిని సన్మానించారు ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కిష్టయ్య మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మను వైద్యం చేసి అందిస్తారని ఆయన తెలిపారు వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషులను బతికించే ఓ మహా శక్తిగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న ప్రతి డాక్టర్లకు ఈ డాక్టర్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ఆకుల నరేందర్ ఆకుల మల్లేశం వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుంచి 72 గంటల కళాశాలల బంద్

**పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్**

**కలం జ్యోతి, నిర్మల్:** పెండింగ్ లో ఉన్న రూ.7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో 72 గంటల కళాశాలల బంద్ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్ కోరారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవనంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జూలై 2, 3, 4 తేదీలలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ పిలుపును విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం, అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేలా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజ్, నవీన్, శివ, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.




## విద్యా రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం**

**కలం జ్యోతి, నిర్మల్:** విద్యా రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం విమర్శించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా సమితి అధ్వర్యంలో నిర్మల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై నేటికీ 20 రోజులు అవుతున్నా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, అవసరమైన మౌలిక సదుపాయాలు, ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులు భర్తీ చేయడంలో విఫలం అయిందని ఆరోపించారు. అలాగే వర్షాకాలం విద్యార్థులకు శిథిలావస్థలో ఉన్న భవనాల మూలంగా వర్షాకాలంలో వర్షాలు పడి పెచ్చులు ఊడి ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. వెంటనే విద్యార్థులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలో సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్, జశ్వంత్, కిరణ్, రాజేందర్, శ్రావణ్ పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం

**మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి**

**కలం జ్యోతి, చెన్నారావుపేట:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలం జల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ కాపీని లబ్ధిదారుడు మేర్గు విజేందర్ కుటుంబానికి నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపీపీ వీరారెడ్డి గారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం కచ్చితంగా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ జరుపుల మరి బిక్షం,కాటా శ్రీనివాస్, ఇరుకుల శ్రీనివాస్, మెండె భద్రయ్య, రజనీకర్ రెడ్డి,జక్క రవి, మెండె విజేందర్, కస్తూరి వెంకటేశ్వర్లు, యాకంభ్రం, వీరన్న, కొర్ర మోతు, యాకుబ్ పాషా, గంగిడి భాస్కర్ రెడ్డి, రాదారపు కృష్ణ, జరుపుల స్వామి, దొడ్డ కూమారస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి పారితోషికం ఈక్వేషన్.. వాళ్లంతా నోర్మూసేలా!



హీరోలతో సమానంగా పారితోషికాలు హీరోయిన్లకు ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ముఖ్యంగా బాలీవుడ్ హీరోయిన్లు కొంత మంది ఈ విషయంలో గట్టిపోరాటమే చేస్తున్నారు. దీపికా పదుకొణే, విద్యా బాలన్, కరీనా కపూర్, అలియాభట్ , కత్రినా కైఫ్ లాంటి భామలు పబ్లిక్ గానే డిమాండ్ చేసారు. హీరోలకు ఏ విషయంలో తక్కువ? మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో ఇక మార్పులు రావా? ఎందుకు ఈ వివక్ష అనే అంశాన్ని తెరపైకి తెచ్చిన సందర్భాలు కోకొల్లలు. వీళ్లను మించి టైర్ 2 భామలైతే మరింతగా తమ గళాన్ని వినిపించారు. తాజాగా కీర్తి సురేష్ పారితోషికం విషయంలో ఓ కొత్త ఈక్వేషన్ తెరపైకి తెచ్చింది. ఒక హీరో ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు ఎలా వస్తారో? అదే స్థాయిలో హీరోయిన్ ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు వచ్చినప్పుడు సమాన పారితోషికం అడిగితే బాగుంటుంది? అలాంటి వాళ్లకు కచ్చితంగా డిమాండ్ చేసే అధికారం ఉంటుందని తన అభిప్రాయంగా చెప్పుకొచ్చింది. తన వరకూ పారితోషికం అన్నది లాస్ట్ ఆప్షన్ గా ఉంటుందంది. ముందుగా కథ, అందులో తన పాత్ర ఎలా ఉంటుందో చూస్తాను తప్ప పారితోషికం ఎంత చెల్లిస్తారు? అన్నది ఏనాడు ఆలోచించలేదంది. ఇప్పటి వరకూ కమిట్ అయిన సినిమాల విషయంలో ఇదే రూల్ పాటించానని..భవిష్యత్ లోనూ ఇలాగే ఉంటానని తెలిపింది. మృణాల్ ఠాకూర్ కూడా కీర్తి విధానంలోనే సినిమాలు చేస్తోంది. డబ్బు కంటే చేసే పాత్రకు ప్రాధాన్యత ఇస్తుంది. వీళ్లిద్దరు ఇండస్ట్రీలో రేర్ పీస్ లు. చాలా మంది భామలు పారితోషికం తర్వాత పాత్రల గురించి చర్చిస్తుం టారు. పాత్ర ఎంత గొప్పదైనా నచ్చిన పారితోషికం చెల్లించకపోతే నిర్మొహమాటంగా ఆ ప్రాజెక్ట్ ను వదులు కుంటారు. ఈ విషయంలో నిర్మాతలు కూడా తక్కువేం కాదు. డిమాండ్ ఉన్న వాళ్ల వైపే మొగ్గు చూపడంతో వాళ్లు కొండెక్కి కూర్చుంటారు. ఇండస్ట్రీలో ఈ విధానం మారాలని దిల్ రాజు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటారు.